అభివృద్ధిలో ముందు వరుసలో నిలుపుతా..

# దేవరుప్పుల.. బీఆర్ఎస్‌కు కంచుకోట

- నన్ను నమ్మి పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన ప్రాధాన్యమిస్తా..
- కోలుకొండలో కాంగ్రెస్‌కు కాలం చెల్లింది
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- కాంగ్రెస్, టీడీపీల నుంచి బీఆర్ఎస్‌లో భారీగా చేరిక


మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కోలుకొండ కాంగ్రెస్, టీడీపీ శ్రేణులు

దేవరుప్పుల, అక్టోబర్ 3: దేవరుప్పుల.. బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా ఉన్నదని, మండలంలో జరిగిన అభివృద్ధే ఇందుకు కారణమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ బంజరాహిల్స్‌లోని మంత్రి నివాసంలో కాంగ్రెస్, టీడీపీల నుంచి బీసీ నాయకులు, కార్యకర్తలు భారీగా బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి దయాకర్‌రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ.. తనపై నమ్మకముంచి వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన శ్రేణులకు తగిన ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. దేవరుప్పుల వాగుపై చెక్‌డ్యాంల నిర్మాణంతో భూగర్భ జలాలు పెరిగి నీటి ఊటలు వస్తున్నాయన్నారు. అత్యధికంగా డబుల్ బెడ్‌రూంల నిర్మాణం జరిగిందని, సంక్షేమ పథకాలు పార్టీలకతీతతంగా ఇంటింటికీ అందాయని మంత్రి తెలిపారు. తనకు అన్ని విధాలా సహకరిస్తున్న దేవరుప్పుల మండలాన్ని అభివృద్ధిలో ముందు వరసలో ఉంచుతానని అన్నారు. కోలుకొండ గ్రామం నుంచి మూడు రోజుల్లో భారీ చేరికలు జరిగాయని, తనపై నమ్మకంతో వివిధ పార్టీల నుంచి వస్తున్న వారికి పథకాల్లో ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

## కోలుకొండలో కాంగ్రెస్‌కు కాలం చెల్లింది

కోలుకొండలో కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లింది. మొన్న కాంగ్రెస్‌కు చెందిన ఎస్సీ యువకులు పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకోగా, నేడు కాంగ్రెస్, టీడీపీల నుంచి బీసీ వర్గాలు భారీగా బీఆర్ఎస్‌లో చేరాయి. వారందరికీ మంత్రి ఎర్రబెల్లి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో కోలుకొండలో కాంగ్రెస్ పార్టీ ఉనికి కోల్పోయే స్థాయికి వచ్చిందని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. దీనికి మంత్రి దయాకర్‌రావు చేసిన అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందడమేనని పేర్కొన్నారు. కాగా బీఆర్ఎస్‌లో చేరిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీసు వేంకటేశ్వర్లు, ఎలుక సంపత్, మిట్ట భిక్షపతి, వీ నరేశ్, మిట్ట శ్రీనివాస్, పసుపోజు సంపత్, టీడీపీ నుంచి గ్రామశాఖ అధ్యక్షుడు గూడూరు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కౌడగాని కుమారస్వామి, కార్యదర్శి చీకట్ల ఎల్లయ్య, కోశాధికారి చీకట్ల కుమారస్వామి, భూమండ్ల యాకస్వామి, దామెర శంకర్, రచ్చ శ్రవణ్‌కుమార్, రామానుజం, పామల చినవెంకయ్య, కౌడగాని కుమార్, గనుపాక పరశురాములు, శ్రీనివాస్, బాషంపల్లి ప్రశాంత్, లింగాల పరశురాములు, ఎస్‌డీ సత్తార్, కొండూరు రాజేశ్, దామెర మల్లేశ్, సామల సురేశ్, కోతి కృష్ణమూర్తి ఉన్నారు. వీరందరిని బీఆర్ఎస్ యూత్ నాయకుడు కోతి ప్రవీణ్, సర్పంచ్ కూర్నాల రవి, ముత్యాల కృష్ణమూర్తి, గ్రామశాఖ అధ్యక్షుడు గనుపాక ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి సతీశ్, గ్రామ ఇన్‌చార్జి గొడుగు మల్లికార్జున్, ఏఎంసీ డైరెక్టర్ బోనగిరి యాకస్వామి, బీఆర్ఎస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు, సోషల్ మీడియా ఇన్‌చార్జి నంగునూరి పరశురాములు నేతృత్వంలో మంత్రి ఎర్రబెల్లి వద్దకు తీసుకుపోయారు. కార్యక్రమంలో నాయకులు ఇంద్రస్వామి, యామగాని నాగయ్య, పాము మోహన్, యామగాని ఎల్లయ్య, వాసర్ల మల్లయ్య, గుండెకారి శ్రీనివాస్, కన్న రామ్మూర్తి, మాచర్ల వెంకటయ్య, బాబు, నరేశ్, నర్సయ్య, రాజు, శ్రీనివాస్, ప్రభాకర్ ఉన్నారు.

# అభివృద్ధి చేసిన పార్టీకే పట్టం కట్టాలి

- కాంగ్రెస్, బీజేపీని నమ్మి ఓటు వేయొద్దు
- సీఎం కేసీఆర్ పాలనలోనే గ్రామాల్లో సకల సౌకర్యాలు
- ఎవరెన్ని చేసినా మళ్లీ బీఆర్ఎస్‌దే గెలుపు
- మైనార్టీలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం
- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్


మహబూబాబాద్ రూరల్: పర్వతగిరిలో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 3 : తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చేసిన పార్టీకే ప్రజలు పట్టం కట్టాలని, కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలు నమ్మి ఆ పార్టీలకు ఓటేసి మోసపోవద్దని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని అమనగల్‌లో రూ.కోటి80 లక్షలతో, గుండాలగడ్డ తండాలో రూ.కోటి12 లక్షలతో, లక్ష్మాతండాలో రూ.53 లక్షలతో బీటీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు పూలతో ఘనస్వాగతం పలికారు. తండావాసులతో కలిసి ఎమ్మెల్యే నృత్యం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత పాలకులు గిరిజన తండాల అభివృద్ధిపై శ్రద్ధ పెట్టలేదని, గిరిజనులను కేవలం ఓటుబ్యాంకుగా మాత్రమే వాడుకున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు గ్రామాల్లో తిరుగుతూ మాయమాటలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని, వారిని నమ్మి మోసపోవద్దన్నారు. అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్నిరంగాల్లో అభవృద్ధి చేశారని, దళితులకు దళితబంధు, రైతులకు పెట్టుబడి సాయం, బీసీలకు రూ.లక్ష ఆర్థిక సాయం, మైనార్టీ బంధు, గొల్లకురుమలకు గొర్రెల పంపిణీ, మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలను అందిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లోని ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఉంటేనే మరింత అభివృద్ధి జరుగుతుందని, 40 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ చేయని అభివృద్ధిని సీఎం కేసీఆర్ కేవలం తొమ్మిదేళ్లలో చేసి చూపించారని అన్నారు. ఎంతో కష్టపడి 24 గంటల విద్యుత్ తీసుకొచ్చి రైతులకు మూడు పంటలకు సాగునీళ్లు ఇస్తున్న కేసీఆర్‌కు ప్రజలంతా అండగా ఉండి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లూనావత్ ప్రియాంక, మండల అధ్యక్షుడు తేళ్ల శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్‌నాయక్, నాయిని రంజిత్ కుమార్, సుధగాని మురళి, ఆవుల వెంకన్న, మందుల రఘు, నలమాల సుధాకర్, సర్పంచ్‌లు ఇనుగుర్తి శ్యామ్‌కుమార్, బాలకిషన్, పర్కాల వెంకన్న, నాయకులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

మహబూబాబాద్, అక్టోబర్ 3 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు అండగా నిలుస్తున్నదని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఆయన మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లను మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఒంటరి మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు, కుల వృత్తుల వారి కి రాష్ట్ర సర్కారు పింఛన్లు అందిస్తూ ఆసరాగా నిలుస్తున్నదన్నారు. పేదింటి ఆడబిడ్డల పెండ్లికి తల్లిదండ్రులు ఇబ్బందిపడొద్దనే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా రూ.లక్షా116 అందిస్తున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. మహిళ గర్భం దాల్చిన దగ్గర నుంచి డెలివరీ వరకు అన్ని ఖర్చులను ప్రభుత్వమే భరించడంతోపాటు కేసీఆర్ కిట్ అందిస్తున్నట్లు తెలిపారు.రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పక్షాన నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మార్నేని శ్రీదేవీరఘు, వైస్ చైర్మన్ ఫరీద్, నీలం దర్గేశ్, మహేందర్ పాల్గొన్నారు.


గార్లలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే హరిప్రియానాయక్

అభివృద్ధి, సంక్షేమంలో

# మనమే నంబర్‌వన్

- రాష్ట్రంలోని ప్రతి గడపకూ అందుతున్న సంక్షేమ ఫలాలు
- త్వరలోనే 650 మందికి గృహలక్ష్మి పథకం వర్తింపు
- ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియానాయక్
- 20 గ్రామ పంచాయతీల్లో యువతకు క్రీడాసామగ్రి పంపిణీ

గార్ల, అక్టోబర్ 3 : అభివృద్ధి, సంక్షేమంలో మనమే నంబర్ వన్ అని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ అన్నారు. మండలంలోని ముల్కనూరు, పోచారం, గార్ల, బుద్దారం, మర్రిగూడెం, మూడుతండా, పుల్లూరు గ్రామాల్లో మంగళవారం ఆమె డీఎంఎఫ్‌టీ నిధులు రూ.14.11కోట్లతో సీసీ, బీటీ రోడ్లకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గార్ల నుంచి పూమ్యతండా, శేరిపురం, మర్రిగూడెం, అంకన్నగూడెం, సీతంపేట గ్రామాలకు రూ.3.14కోట్లతో 7 కిలోమీటర్ల బీటీ రోడ్డును నిర్మించినట్లు తెలిపారు. పాదయాత్ర సమయంలో ప్రజలకిచ్చిన హామీ మేరకు సీఎం కేసీఆర్ సహకారంతో బీటీ రోడ్డును నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. పోడు రైతులకు భూమి హక్కు పట్టాలు అందించడంతోపాటు రైతుబంధు పథకాన్ని వర్తింపజేసినట్లు తెలిపారు. మండలంలోని 20 గ్రామాల్లో సీసీ, బీటీ రోడ్లు నిర్మించి ప్రారంభించినట్లు తెలిపారు. దళితబంధు, బీసీలకు రూ.లక్ష సాయం, గృహలక్ష్మి పథకంతో ఎంతోమంది నిరుపేదలకు లబ్ధి జరుగుతున్నదన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా త్వరలోనే 650 మందికి రూ.3లక్షలు అందజేస్తామన్నారు. అనంతరం 20 గ్రామ పంచాయతీల గ్రామీణ క్రీడాకారులకు రూ.11.50లక్షల క్రీడాసామగ్రిని పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడల్లో రాణించేలా ప్రభుత్వ ప్రోత్సహిస్తున్నదన్నారు. అనంతరం మర్రిగూడెంలో రూ.15లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మూడు శివాజీ చౌహాన్, ఎంపీటీసీ శీలంశెట్టి రమేశ్, సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్, మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, మండల కోఆప్షన్ ఖాదీర్‌బాబా, మర్రిగూడెం సర్పంచ్ భూక్యా బుజ్జీ, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు పానుగంటి రాధాకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి లింగాల ఉమేశ్, ఎంపీడీవో రవీందర్, ఎంపీవో రజిని, తహసీల్దార్ స్వాతిబిందు, పంచాయతీ కార్యదర్శి కుమారస్వామి, నాయకులు పాల్గొన్నారు.

